కొత్త భవనంలోనూ సమస్యలే!

- పాఠశాల భవనం చుట్టూ వర్షపు నీరు
- డ్రెయినేజీ వ్యవస్థలేక ఇబ్బందులు
- రోడ్డు అంతా బురద మయం


ముప్కాల్ కేజీబీవీ భవనం


కేజీబీవీ గ్రౌండ్‌లో నిలిచిన వర్షపు నీరు

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని కేజీబీవీ నూతన భవనంలో నెలకొన్న పలు సమస్యలతో విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్నేళ్లు అద్దె భవనంలో కొనసాగిన కేజీబీవీ 20 రోజుల క్రితం నూతన భవనంలోకి మార్చారు. ఈ పాఠశాలలో 5 నుంచి 10వ తరగతి వరకు 280 మంది విద్యార్థులు చదుతున్నారు. కొత్త భవనంలోకి వచ్చినా విద్యార్థులకు ఆనందం లేకుండా పోయింది. పాఠశాల భవనం నుంచి పంట పొలాల మధ్యలో నిర్మించారు. వర్షం కురిసిన ప్రతిసారి పాఠశాల చుట్టూ వర్షపు నీరు చేరుతోంది. అంతేకాకుండా పాఠశాల నుంచి డ్రెయినేజీ వ్యవస్థను నిర్మించకపోవడంతో నీరు అక్కడే నిలుస్తోంది. సెప్టిక్ ట్యాంకుల నుంచి నీరు కూడ పోవడం లేదు. దీంతో పాఠశాల కంపుకొడుతోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముప్కాల్, కొత్తపల్లి రోడ్డు నుంచి పాఠశాలకు వెళ్లే దారి ఉంది. ఆ దారి అంతా గుంతల మయంగా ఉంది. చినుకు పడితే చిత్తడిగా అవుతుంది. వెంటనే సీసీ రోడ్డును నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి నూతన పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు విన్నవించాం

పాఠశాల ఆవరణలో, చుట్టూ వర్షపు నీరు నిల్వ ఉండటంతో ఉన్నతాధికారులకు విన్నవించాం. రోడ్డు నిర్మాణం కూడా చేపట్టాలని కోరాం. రోడ్డు నుంచి సామగ్రి తీసుకురావాడానికి ఇబ్బంది అవుతుంది.

– వినోద, ప్రత్యేకాధికారిణి, ముప్కాల్

క్లుప్తంగా

భవన నిర్మాణానికి భూమిపూజ



కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్‌లో రూ.10 లక్షల ఎస్డీఫ్ నిధులతో చేపట్టే సఖ్యత సంఘ భవన నిర్మాణానికి ఏఎంసీ చైర్మన్ నర్సయ్య ఆదివారం భూమిపూజ చేశారు. ఏఎంసీ చైర్మన్ బుచ్చన్న, నాయకులు రవి, ప్రవీణ్, బుచ్చిమల్లయ్య, మురళి, భూమేశ్, దేవేందర్, శ్రీనివాస్, సుమన్, మహేశ్, రవీందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆమ్ ఆద్మీ పార్టీలో పలువురి చేరిక

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఆమ్ ఆద్మీ పార్టీలో పలువురు చేరినట్లు ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి అవేస్ ఆదివారం తెలిపారు. ఆర్మూర్‌కు చెందిన ఎంబీటీ మజ్లిస్ బచావ్ తైహెరిక్ పార్టీ నుంచి షేక్ వసీం, రిజ్వాన్ హన్సారీ, ముక్తార్ హుస్సేన్ ఫుర్కాన్, మాక్లూర్‌కు చెందిన సుధాకర్, సుశీల, సువర్ణ పార్టీలో చేరారన్నారు.

శ్రీనివాస్‌రెడ్డి సేవలు మరువలేనివి



పెర్కిట్: మిర్దాపల్లి హెచ్‌ఎం కుంట శ్రీనివాస్ రెడ్డి సేవలు మరువలేనివని డీఈవో అశోక్ కుమార్ అన్నారు.ఆర్మూర్ మున్సిపల్ పరిదిలోని మామిడిపల్లిలో ఆదివారం ఆలూర్ మండలం మిర్దాపల్లి హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డీఈవో హాజరై మాట్లాడారు. హెచ్‌ఎంగా శ్రీనివాస్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్మూర్, ఆలూర్ మండలాల ఎంఈవోలు రాజ గంగారాం, మేస నరేందర్, పీఆర్టీయూ నాయకులు పెంట జలందర్, అశ్ఫాక్ అహ్మద్, ఇట్టం గోపాల్, జిందం నరహరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం వినతి



డొంకేశ్వర్: మండలంలోని దత్తాపూర్, గంగాసముందర్ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించాలని గ్రామాల నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డిని కలిసి వినతిపత్రాలు అంజేశారు. దత్తాపూర్‌లో పోచమ్మ, పెద్దమ్మ, బీమన్న ఆలయాలతో పాటు దత్త ఆశ్రమం, విలేజ్‌పార్క్ వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. పలువాడలకు సీసీ రోడ్లు, మహిళా భవన్ మంజూరు చేయాలన్నారు. అలాగే గంగాసముందర్‌లో పలు కాలనీల్లో సీసీ డ్రైన్లు, రోడ్లు, శ్మశాన వాటికలో నీటి సౌకర్యం, నూతన జీపీ భవనాన్ని నిర్మించాలని వినయ్‌రెడ్డిని కోరారు. నాయకులు జంగాల నాగరాజు, సుంకరి రాజు, కొట్టే చిన్న భూమన్న, ప్రవంతి, సాయన్న తదితరులు ఉన్నారు.

రోడ్డు వేయాలని గ్రామస్తుల ధర్నా



వర్ని: మండల కేంద్రం నుంచి తగిలేపల్లి గ్రామానికి రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఆదివారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. వర్ని నుంచి తగిలేపల్లి వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. చించోళ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ హరినాయక్, గంగప్ప, చింతం రమేశ్, అశోక్, శ్రీకాంత్, శంకర్, సురేశ్, అరుణ్, హుస్సేన్, మహేశ్, గుజ్జ అశోక్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


రెంజర్లలో ప్రొసీడింగ్‌ను అందజేస్తున్న నాయకులు

బాల్కొండ : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ముప్కాల్ మండలం రెంజర్లలో రెండో విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్‌లను ఆదివారం లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేశ్వర్‌గౌడ్‌కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హులకు ప్రభుత్వం ఇళ్లు అందిస్తోందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మగ్గిడి ముత్యంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, నాయకులు ఆకుల పెద్ద రాజన్న, షరీఫ్, రమేశ్, బుల్లెట్ రాంరెడ్డి, గంగా శేషాద్రి, ఆకుల రమేశ్, సాగర్, ప్రదీప్, మల్లేశ్, రాజన్న, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం


సబ్‌స్టేషన్‌లో వీసీబీని ప్రారంభిస్తున్న డీఈ ముక్తార్

రుద్రూర్: ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ పని చేస్తుందని ట్రాన్స్‌కో డీఈ ముక్తార్ అన్నారు. కోటగిరి మండలం కొత్తపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వీసీబీ(వాక్యుమ్ సర్క్యూట్ బ్రేకర్)లను ఆదివారం ఆయన ప్రారంభించారు. గృహ వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను సరాఫరా చేయడానికి రూ. మూడు లక్షల వ్యయంతో వీసీబీ పరికరాలను అమర్చామని పేర్కొన్నారు. దీంతో కొత్తపల్లి విద్యుత్ వినియోగదారులకు, వ్యవసాయ పీడర్‌కు అంతరాయం లేకుండా విద్యుత్ సరాఫరా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రుద్రూర్ ఏడీఈ తోట రాజశేఖర్, కోటగిరి ఏఈ బుజ్జిబాబు, విద్యుత్ సిబ్బంది ప్రేమ్ దాస్, వెంకటేశం, రాజు గౌడ్, రవి, వైద్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న రామ్మోహన్ రావు, పాల్గొన్న సభ్యులు

పెర్కిట్ : విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.రామ్మోహన్ రావు డిమాండ్ చేశారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ఆదివారం రిటైర్డ్ ఉద్యోగులతో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రిటైర్డు ఉద్యోగులు ఎదుర్కొంటున్న డీఏ, పీఆర్సీ, నగదు రహిత వైద్యం, సీజీహెచ్‌ఎస్ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు, పెన్షన్‌పై కేంద్ర ప్రభుత్వ పాలసీ తదితర సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. మరో అతిథి రిటైర్డు ఏసీపీ గంగాధర్ మాట్లాడుతూ బడ్జెట్ మొత్తం ఉద్యోగులకు, పెన్షనర్లకే వెచ్చిస్తున్నామని చెబుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. సమావేశంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆర్మూర్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొమ్మెన శంకర్, గౌరవ అధ్యక్షుడిగా మాదరి సాయన్న, కార్యదర్శిగా లింబా గౌడ్, కోశాధికారిగా రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవీఎల్ నారాయణ, సిర్ప హన్మాండ్లు, బాబా గౌడ్, జార్జ్, బన్సీలాల్, సాంబశివ రావు, రాధ కిషన్, సాయన్న, శంకర్, రాజేందర్, లింబా గౌడ్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యేతో సమస్యలు విన్నవిస్తున్న కాలనీవాసులు

వేల్పూర్: వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలోని కేసీఆర్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కాలనీ వాసులు ఆదివారం రాత్రి మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి విన్నవించారు. గ్రామానికి పరామర్శకు ఎమ్మెల్యే వచ్చిన విషయాన్ని తెలుసుకున్న కాలనీవాసులు ఆయన వద్దకు వెళ్లి తమ గోడు వెళ్లబోసుకున్నారు. చాలా రోజులుగా మిషన్ భగీరథ నీరు రావడం లేదని, గ్రామం నుంచి కాలనీకి ఉన్న దారిలో వీధి దీపాలు వెలుగక చిమ్మ చీకట్లో బిక్కు బిక్కు మంటూ వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ నీటి కోసం వేల్పూర్‌కు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోయారు. స్పందించిన ఎమ్మెల్యే ఎస్ఈ రాజేందర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను తెలిపారు. వెంటనే నీటి సరఫరా చేయించాలని చెప్పారు. వీధి దీపాలు లేని విషయాన్ని జీపీ కార్యదర్శితో మాట్లాడగా, వెంటనే ఏర్పాటు చేయిస్తామని కార్యదర్శి పేర్కొన్నారు.

మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం



బాల్కొండ : మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందని నాయకులు అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అంబటి నవీన్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు ఆరేపల్లి నర్సయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈద్గా ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం

పెర్కిట్: ఆర్మూర్ మండలం చేపూర్‌లో ఈద్గా ప్రహరీ నిర్మాణ పనులను బీఆర్‌ఎస్ నాయకుడు షాహీద్ ఆదివారం ప్రారంభించారు. బీఆర్‌ఎస్ నాయకుడు షాహీద్ ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డిని ఇటీవల కలిసి కోరారు. స్పందించిన సురేశ్ రెడ్డి తన ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.5 లక్షల నిధులు మంజూరు చేశారు. దీంతో నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో చేపూర్ మర్కజ్ కమిటీ అధ్యక్షుడు ముజాహిద్ ఖాన్, నజీబ్ ఖాన్, అజీమ్, ఖాలేద్ అలీ, ఫహద్ అక్తర్, అజార్, అమీర్, అబ్బు, ఇర్షాద్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీ సేవ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పొలాల్లో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపాలి

రుద్రూర్: అధిక వర్షాలతో పొలాల్లో ఉన్న నిల్వ నీటిని బయటకు పంపాలని కోటగిరి వ్యవసాయాధికారి రాజు ఆదివారం సూచించారు. పంటలపై పేరుకున్న ఇసుకను తొలగించాలని, పంట తక్షణ రికవరికి పంటలో నిరోధక శక్తి పెంచడానికి తగు ఎరువులను పిచికారీ చేయాలన్నారు. సూక్ష్మ పోషకాలు కలిపితే వేగంగా పునరుద్ధరణ జరుగుతుందన్నారు.

నిధులు మంజూరు చేయాలి

నవీపేట: మండలంలోని నాళేశ్వర్ ఎత్తిపోతల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి రైతులు వినతి పత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఆదివారం కలిసి సమస్యలను విన్నవించారు. ఇటీవల గోదావరి నది వరద ఉధృతికి లిఫ్ట్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు నీటమునిగాయని అన్నారు. మరమ్మతులకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధ చేశారని పేర్కొన్నారు. లిఫ్ట్ కింద 1695 ఎకరాలు సాగులో ఉన్నాయని, నిధులు మంజూరు చేయాలని కోరారు. మరమ్మతులకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంచందర్, మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్, లిఫ్ట్ డైరెక్టర్లు శ్రీకాంత్, గణేశ్, కిరణ్, కాంతారావు, దత్తు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


ఉమ్మెడలో నిమజ్జనానికి తరలుతున్న గణేశ్ విగ్రహం


పెర్కిట్‌లో..

రెండో రోజూ కొనసాగిన వినాయక నిమజ్జనం


ఆర్మూర్‌లో గంగమ్మ ఒడికి చేరుతున్న వినాయకుడు


గూండ్లచెరువుకు చేరుకున్న గణనాథులు

నందిపేట్/ పెర్కిట్/ ఆర్మూర్‌టౌన్/ రుద్రూర్/ రెంజల్/ నవీపేట్: నందిపేట్ మండలంలోని ఉమ్మెడ బ్రిడ్జి వద్ద భారీ విగ్రహాల నిమజ్జనం రెండో రోజు ఆదివారం కొనసాగింది. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు గ్రామాల నుంచి ఎనిమిది అడుగుల కంటే ఎత్తు ఉన్న విగ్రహాలను నందిపేట మండలం ఉమ్మెడ వద్ద గోదావరి నదికి తరలించారు. బ్రిడ్జి పై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రేన్ల సాయంతో విగ్రహాలను నదిలో నిమజ్జనం చేశారు. బ్రిడ్జి వద్ద వివిధ శాఖల అధికారులు నిమజ్జనోత్సవాన్ని పర్యవేక్షించారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆర్మూర్‌తో పాటు ఆలూర్ మండపాల్లో గణేశ్ నిమజ్జనం ముగిసింది. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా యువకులు డీజే పాటలకు, డప్పు వాయిద్యాలకు నృత్యాలు చేస్తూ ముందుకు సాగా రు. రుద్రూర్‌లోని సార్వజనిక్, నవయుగ, శ్రీ కృష్ణ గణేశ్ మండలి గణనాథులను నిర్వాహకులు స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. సార్వజనిక్ గణేశ్ మండలి ఏర్పాటైన 75 ఏళ్ల పూర్తయిన సందర్భంగా డైమండ్ జూబ్లీ వేడుకలను వైభవంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వేడుకలను బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి తిలకించారు. సార్వజనిక్ మండలి సభ్యుల కోరిక మేరకు నూతనంగా రూపొందించిన వినాయకుని శోభాయాత్ర రథం నిలిపే షెడ్డుకు రూ. ఐదు లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఐ కృష్ణ, ఎస్సై సాయన్న బందోబస్తును పర్యవేక్షించారు. రెంజల్, తాడ్‌బిలోలి, దూపల్లి గ్రామాల్లో గణనాథులకు శోభాయాత్ర నిర్వహించారు. యంచ గోదావరి నది సమీపంలోని బ్రిడ్జిపై నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. భారీ విగ్రహాలను క్రేన్‌ల సహాయంతో నిమజ్జనం చేశారు.


ఉమ్మెడలో గంగమ్మ ఒడికి చేరుతున్న వినాయకుడు


రెంజల్‌లో నృత్యాలు చేస్తున్న భక్తులు


రుద్రూర్‌లో నృత్యం చేస్తున్న కళాకారులు


గోదావరి నది బ్రిడ్జిపై గణనాథుల క్యూ

ఆలయాల మూసివేత



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో ఉన్న ఆలయాలు ఆదివారం చంద్రగ్రహణం ఉండటంతో మూసివేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. సోమవారం ఉదయం ఆలయాలను తెరవనున్నట్లు పేర్కొన్నారు.



ఎడపల్లిలో..

బోధన్: సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో ఆదివారం ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామ శివారులోని లక్ష్మీ నృసింహ స్వామి ఆలయ ముఖద్వారం తలుపులను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మూసివేశారు. సోమవారం ఉదయం 7 గంటలకు ముఖ ద్వారం తలుపులు తెరిచినంతరం ఆలయాన్ని శుభపర్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ ఈవో వేణు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ రఘు,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మికం..

ఆలయానికి మైక్‌సెట్ వితరణ



నవీపేట: మండలంలోని యంచలో ఉన్న పురాతన వేంకటేశ్వర స్వామి ఆలయానికి దాన ధర్మ మోక్ష ధర్మ ట్రస్టు సభ్యులు ఆదివారం మైక్‌సెట్‌ను వితరణగా అందజేశారు. ట్రస్టు నిర్వాహకులు ఉట్కూరి వెంకట్, నరేశ్ మాట్లాడుతూ.. పురాతన ఆలయాల అభివృద్ధికి ట్రస్టు కృషి చేస్తుందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ధూపదీప నైవేద్యాలకు అవసరమైన సామగ్రిని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వీడీసీ అధ్యక్షుడు సాయిలు, అర్చకులు ప్రభు, గ్రామ పెద్దలు విజయ్ కుమార్, చందర్, లక్ష్మణ్, రాధా కిషన్, యోగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకారం

రుద్రూర్: పొతంగల్ మండలం సుంకిని శివారులో నిర్మిస్తున్న బీరప్ప ఆలయంలో టైల్స్ వేయడానికి బీజేపీ నాయకుడు, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ ముందుకు వచ్చారు. టైల్స్‌కు అయ్యే వ్యయాన్ని అంచనా వేయించాలని ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు. సతీశ్ మహరాజ్, చింతల్‌వార్ రమేశ్, గంగాధర్, రాజాగౌడ్, లక్ష్మణ్, నాగనాథ్, శంకర్, సతీశ్, రాహుల్ తదితరులు ఉన్నారు.

ఆలయంలో అన్నపూజ



రుద్రూర్: మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు రాజేశ్వరప్పా ఆధ్వర్యంలో భక్తులు అన్నపూజ నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి సందర్భంగా ఆ లయంలో అన్నపూజ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

బోధన్/ ఆర్మూర్‌టౌన్/ బోధన్‌టౌన్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ ఇంటర్నేషనల్ 320 డీ సంస్థ హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఆదివారం గురువందనం కార్యక్రమాన్ని నిర్వహించింది. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను ఎంపిక చేసి ప్రశంసాపత్రాలు, శాలువా, పూల మాలలతో ఘనంగా సత్కరించింది. ఈ సత్కారానికి బోధన్ మండలంలోని పెంటాకలాన్ జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ అసిస్టెంట్ నర్సడిగల్ల అబ్బయ్య, పట్టణ కేంద్రంలోని శక్కర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక ఎయిడెడ్ పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం కొలిచెలిమల సుహాసిని ఎంపికయ్యారు. నిర్వాహకుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, సత్కారం అందుకున్నారు. లయన్స్ డిస్ట్రిక్ గవర్నర్ అమర్‌నాథ్‌రావు, ముఖ్య అతిథి లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ చైర్‌పర్సన్ బాబు రావు, డిస్ట్రిక్ గవర్నర్ ప్రతాప్ రెడ్డి, ఐఏఎస్ కళాశాల మాజీ విద్యా కమిషనర్ కె.లక్ష్మినారాయణ చేతుల మీదుగా సత్కారం పొందారు.

ఆర్మూర్ పట్టణంలోని పట్టణ పద్మశాలి సంఘం భవనంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మ్యాక మోహన్ దాస్, కార్యదర్శి కొక్కుల రమాకాంత్, కోశాధికారి భాస్కర్, అనంతరావు, యఘ్నేశ్, రాజేశ్వర్, గణపతి, బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో లయన్స్ ఇంటర్‌నేషనల్ డిస్ట్రిక్ 320డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం దొంతుల రవీందర్‌ను లయన్స్ క్లబ్ ప్రతినిధులు బాబురావు, అమర్నథ్‌ను సన్మానించారు. నాయకులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణం రాకాసీపేట్‌లోని హోలీ ట్రినిటీ చర్చ్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాస్టర్ రూబెన్ మార్క్, చర్చి కమిటీ ప్రతినిధులు, క్రైస్తవులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


హైదరాబాద్‌లో లయన్స్ క్లబ్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న టీచర్లు


ఆర్మూర్‌లో.. పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు


మామిడిపల్లి హెచ్‌ఎంను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు


రాకాసీపేట్ చర్చిలో ఉపాధ్యాయులను సన్మానించిన క్రైస్తవులు